

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 28 మే 2025 - పేజీలు 8


# రైతులకు చుక్కలు..

# సర్వేయర్లకు కాసులు

- కాసులిస్తేనే లోపాల సవరణ
- గ్రామ సభల్లో పూర్ సమస్యలపైనే ఫిర్యాదులు
- రెవెన్యూ మంత్రి హెచ్చరించిన పట్టించుకోని అధికారులు
- సొమ్ము నిచ్చిన వారికే భూములు కలుపుతున్నారు
- ఫిర్యాదులు వచ్చినా పట్టించుచుకునేది ఎవరు?

గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్‌పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం. సొమ్మునిచ్చిన వారికి పక్కనున్న భూములు కలుపుతున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. చాలాచోట్ల సర్వేయర్లు, వీఆర్వోలు, ఆర్ ఐ లు. కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కాసుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి పనులు చేయడం వల్ల ఏ గ్రామంలో , ఏ రైతును కదిలించిన భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. ఇటీవల రెవెన్యూ సదస్సులో సమస్యల పరిష్కారం కావడం లేదని కొంతమంది ఉన్నతాధికార దృష్టికి తేవడంతో దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ ఉంటే సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు అధికారులు ఆయన నిలదీశారు. ఫిర్యాదులు తీసుకుంటున్నారే తప్ప వాటిని పరిష్కరించేందుకు అధికారులు ఏమాత్రం సర్వ తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో


గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్‌పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం.

మీరు భూ సర్వేకోసం దరఖాస్తు చేశారు కదా.. నాలుగు రోజుల్లో చేసేస్తాం.. ఈలోపు కొంత నగదు అవసరముంది. మళ్లీ తిరిగిచ్చేస్తాం. లేదంటే చాలా సమయం పడుతుంది. తర్వాత మీ ఇష్టం... రంగయ్య మీ భూమి సర్వే పూర్తయ్యింది. దస్త్రాలు మండల కార్యాలయానికి వెళ్లాలి. పైఅధికారులు పని పూర్తి చేయాలంటే ఎంతకొంత ఇచ్చుకోవాలి కదండీ... త్వరగా చూడండి. ఇలా తెనాలి డివిజన్ పరిధిలోని కొందరు కొందరు సర్వేయర్లు రైతుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. సర్వే అనంతరం వెబ్ ల్యాండ్‌లో ఏర్పడిన భూమి తాలూకు హెచ్చుతగ్గులు, ఎల్‌పీ నంబర్లు సరిచేయడానికి, విడదీయడానికి కొందరు సర్వేయర్లు నగదును డిమాండ్ చేస్తున్నట్లు మిగతా 3వ పేజీలో







## సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు
- నా సినిమా అయినా సరే టికెట్ ధరల పెంపు కావాలంటే ఫిలిం ఛాంబర్ ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించాలి
- సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలి
- జనసేన తరఫువారున్నా చర్యలు తప్పవు

గుంటూరు జిల్లా లేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఆ దిశగా మిగతా 3వ పేజీలో

## గుంటూరులోనే రైల్వే వ్యాగన్లకు మరమ్మతులు

గుంటూరులో రైల్వే వ్యాగన్లు మరమ్మతు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రైల్వే బోర్డు చేసిన ప్రతిపాదనలను ఆ శాఖ ఆమోదించింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని గుంటూరులో రైల్వే వ్యాగన్ల మరమ్మత్తు ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించేందుకు రూ.72 కోట్లు మంజూరు చేశారు. 18 నెలల కాలంలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. వ్యాగన్ల ఓవర్ హాలింగ్ కేంద్రముగా గుంటూరు రైల్వే ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. దీంతోపాటు సరుకు రవాణా చేసే వ్యాగన్ల పర్యవేక్షణ కూడా ఉంటుంది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



- కీలక నిర్ణయం తీసుకున్న రైల్వే బోర్డ్
- మౌలిక సదుపాయాల కోసం రూ.72 కోట్లు మంజూరు
- 18 నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయం

ద.మ. రైల్వేలోనే ప్రత్యేక సదుపాయాలతో అత్యాధునిక వ్యాగన్ల ఓవర్ హాలింగ్ కేంద్రం గుంటూరులో త్వరలో అందుబాటులోకి రానుంది. దీనివల్ల వ్యాగన్లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసే సౌకర్యం కలగనుంది. ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రైల్వే బోర్డు రూ.72 కోట్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి టెండర్లను ఆహ్వానించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ఏడాదిన్నర కాలంలోఅందుబాటులోకి తేవాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**పెరగనున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు :** సరకు రవాణా చేసే వ్యాగన్లను నిత్యం తప్పకుండా పర్యవేక్షిస్తుండాలి. గూడ్స్ రైలుకు వ్యాగన్లు ఏర్పాటు చేసే ముందు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో నిర్దిష్టమైన ప్రమాణాలు ఉన్నాయి. భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆ ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటించేలా అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. ఇందులో భాగంగా 18 నెలలకు ఒకసారి మిగతా 3వ పేజీలో

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన ఇన్‌చార్జి కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెలవారి తనిఖీలలో భాగంగా మంగళవారం ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తనిఖీ చేశారు. సీసీ టీవి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. గోడౌన్ వద్ద భద్రత సిబ్బంది లాగ్ బుక్‌ను పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎం పరిశీలనలో డిఆర్‌ఓ ఎన్ఎస్‌కే.ఖాజావలి, ఆర్డిఓ కె. శ్రీనివాసరావు, అడిషనల్ జిల్లా అగ్నిమాపక అధికారి కె.కృష్ణా రెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కె.వేంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.నాగేశ్వర రావు, ఎలక్ట్రికల్ డివిజన్ డిఈ ఏ.కాళీ మాత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీ రిటర్న్స్ దాఖలు గడువు పెంపు

- **ఆదాయపు పన్ను శాఖ కీలక నిర్ణయం-**
- **జులై 31 నుంచి సెప్టెంబర్ 15కు గడువు పొడిగింపు**
- **ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ ఆలస్యమే కారణం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆదాయ పన్ను రిటర్నుల దాఖలుకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. 2025-26 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఈ గడువు 2025 జులై 31తో ముగియాల్సి ఉండగా, ఇప్పుడు దానిని సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్‌ను జారీ చేయడంలో కొంత జాప్యం జరగడం ఈ గడువు పొడిగింపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ విషయంపై ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేసింది.

## మహానాడులో పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కడప గడపలో మొదటి సారి జరుగుతున్న పసుపు పండగ మహానాడు కార్యక్రమంలో మంగళవారం ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఆయనతోపాటు పలుగురు తెలుగుదేశంలో కూడా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మన్నవ మర్యాదపూర్వకంగా కలిశారు.

## యువకులపై పోలీసుల చర్య అమానవీయం- మానవ హక్కుల వేదిక

**తెనాలి, మేజర్ న్యూస్ :** కానిస్టేబుల్ పై దాడి చేశారన్న ఆరోపణలపై ముగ్గురు యువకులను పోలీస్ ఉన్నతాధికారులు విచక్షణారహితంగా కొట్టడం దారుణమని మానవహక్కుల వేదిక ఓ ప్రకటనలో పేర్కొంది. ఘటనపై పోలీస్ శాఖ విచారణ జరిపి బాధ్యులైన సిబ్బందిని గుర్తించి ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం క్రింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు చట్టపరంగా నడచుకోవాలే తప్ప తమకు నచ్చిన విధంగా కాదని హితవు పలి కారు. తెనాలిలో గత నెలలో ఇద్దరు దళిత, మైనార్టీకి చెందిన ఓ యువకుడిని పోలీసులు బహిరంగంగా కొట్టడం సోమవారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వై రాజేష్, కార్యదర్శి రోహిత్‌లు మంగళవారం ఓ ప్రకటనలో పోలీసుల వైఖరిని ఖండించారు. సదరు కానిస్టేబుల్ పిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకో వాల్సిన పోలీసులు చట్టాన్ని గాలికొదిలి అమానవీయ రీతిలో కొట్టడం సరికా దన్నారు. నిందితులపై కేసులు ఉన్నప్పటికీ వారిపై రాజ్యాంగ బద్ధంగా, న్యాయ పరంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ ఉన్నతాధికారులు తమ పరిధి దాటడం సరికాదన్నారు. పోలీసులు చట్టానికి అతీతులు కాదన్న విషయం గమనించాలని సూచించారు. జరిగిన ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు.

# జిల్లాలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **చట్ట ప్రకారం గోవధ నిషేధ**
- **జంతు హింస నివారణ సంఘంతో ఇన్‌చార్జి కలెక్టర్ సమావేశం**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో బక్రీదు పర్వదినంను ప్రశాంత వాతవరణంలో ఆంధ్రప్రదేశ్ గోవధ నిరోధక చట్టం 1977 నిబంధనలకు అనుగుణంగా జరుపుకునేలా అధికారులు సమన్వయంతో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ జూన్7న జరగబోవు బక్రీదు పండుగ సందర్భంగా గుంటూరు జిల్లా జంతు హింస నివారణ సంఘం సమావేశంను అధికారులు, జంతు హింస నిరోధక సంఘం ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ బక్రీదు పర్వదినం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గోవధ నిరోధక చట్టం 1977 నిబంధనల ప్రకారము గోవధలు నిరోధించడానికి జిల్లాలోని అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితిలోను ఆవులను, చూలు పశువులను, 3 నెలల దూడలు కలిగిఉన్న పశువులను వధించరాదన్నారు. జంతు రవాణా నిబంధనల మేరకు సరైన ధృవీకరణ పత్రం లేకుండా జంతువులను రవాణా చేయరాదని, చట్టనిబంధనలకు లోబడి అనుమతించబడిన జంతువులను మాత్రమే నిర్ణయించబడిన జంతువధశాలలో మాత్రమే వధ చేయాలని, జంతు వధ నిరోధక చట్టాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బక్రీదు సందర్భంగా గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పి.సి.ఎ.చట్టం నిబంధనలు అమలు , పర్యవేక్షణ కొరకు నాలుగు బృందాలు , తెనాలి, పొన్నూరు, ఎం.టి.ఎం.సి పరిధిలో రెండు బృందాలు చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జంతు హింస నివారణ సంఘం సభ్యులు తెలిపిన పలు అంశాలపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ స్పందిస్తూ అనధికారికంగా, నిబంధనలకు విరుద్ధంగా జంతువులు రవాణా జరగకుండా పోలీస్, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ గోవధ నిరోధక చట్టం, 1977 నిబంధనలు ఉల్లంఘించి కేసులు నమోదు చేసిన వారిని ముందస్తుగా పోలీస్ శాఖ వారు బైండోవర్ చేయాలన్నారు. జంతువధ కేంద్రాలలో నిబంధనలు ప్రకారమే నిర్వహించేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనధికారికంగా జంతు వధశాలలు నిర్వహించకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిరంతం పర్యవేక్షించా లన్నారు. జంతువధ శాలలు వద్ద మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం పక్కాగా నిర్వహించా లన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు ఎస్ పి సుప్రజ మాట్లాడుతూ పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి జంతువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరు పోలీసు అధికారులు గోవధ నిరోధక చట్టం తు.చా తప్పకుండా అమలు చేయవలెనని ఏ వర్గము వారు శాంతి సామరస్యములకు విఘాతం కలిగించకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై ప్రభుత్వం సర్వే

- **ఇలా చేస్తే విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు**
- **ఫీజు చెల్లించిన వారు, చెల్లించని వారు సచివాలయాల్లో బయోమెట్రిక్ వేయాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్‌సమెంట్ చెల్లింపులపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పని సరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయో మెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదు లను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

**ఫీజు రీయింబర్స్మెంట్ పై సర్వే**

2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది. విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.



**ఫీజు బకాయిలు**

గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగా విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.

**సచివాలయాలకు ఆప్షన్**

ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాల యాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.

**రసీదులు తప్పనిసరి**

విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.

**ఖాతాల్లో డబ్బులు**

ఫీజు రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్‌లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలి : ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా తెనాలి పోలీస్ లు ముగ్గురు యువకులను కొట్టే దృశ్యాలు ప్రసారం కావడం జరిగింది. సదరు దృశ్యాన్ని పరిశీలించగా గత నెలలో జరిగినట్లుగా మా దృష్టికి వచ్చినది. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై గంజాయి మత్తులో దాడికి పాల్పడినారని తెలిసింది. అది ఆమోదయోగ్యమైంది కాదు, ఖండించ దగినది. జరిగిన సంఘటన గురించి ప్రాథమికంగా విచారించగా వేము నవీన్ ఏ కిల్లర్, చేబ్రోలు, జాన్ విక్టర్, దోమ.రాకేష్, షేక్. కరీముల్లా అను నలుగురు వ్యక్తులు తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐతా నగర్ నందు గంజాయి తాగుతూ దానికి బానిసలుగా మారారు. సామాన్య ప్రజలపై తరచూ దాడులకు పాల్పడుతూ ఉంటున్నారు.



ఈ క్రమంలో తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ తెనాలి 3వ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కన్నా.చిరంజీవి అనే కానిస్టేబుల్ ఇంటికి వెళ్ళే సమయంలో అతనినీ అడ్డగించి అప్పటికే గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు అతనిపై అకస్మాత్తుగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ ఘటనపై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగినది. వీరిపై అప్పటికే తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రౌడీషీట్స్ కూడా నమోదై ఉన్నాయి. ఆ వ్యక్తులు గంజాయి, హత్యాయత్నం, దోపిడి, కొట్లాటలు, దొంగతనాలు, ఆడవారిపై దాడి చేయడం వంటి పలు కేసులలో నిందితులుగా ఉంటూ, జైలు కూడా వెళ్ళి రావడం జరిగింది. 1. వేము.నవీన్ ఏ కిల్లర్ పై 10 కేసులు, 2. చేబ్రోలు. జాన్ విక్టర్ పై 10 కేసులు, 3. దోమ.రాకేష్ పై 09 కేసులు. 4. షేక్. కరీముల్లా పై ఒక కేసు ఉంది. వీళ్లు నేర చరిత్ర కలిగి రౌడీ షీటర్లుగా ఉంటూ విధుల్లో ఉన్న ఒక కానిస్టేబుల్ పై దాడిచేయడం ఎంతో అమానుషం. శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసు శాఖలో పనిచేసే కానిస్టేబుల్‌పై దాడి చేశారంటే సామాన్యులను పరోక్షంగా భయభ్రాంతులకు గురి చేయడమే వారి ఉద్దేశం అని ఎస్పీ వివరించారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే ఐదు సూత్రాలు పాటించాలి

## చేబ్రోలు మండలంలో యోగాంధ్రపై శిక్షణ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండల స్థాయి యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం మండల కేంద్రంలోని గాలి గోపురం వద్దనున్న కమ్యూనిటీ మీటింగ్ హాలులో నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణను అన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది తీసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వీరందరికీ శిక్షణను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ ఉమాదేవి ,మండల విద్యాశాఖ సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్షేమమైన, ప్రశాంతమైన, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేందుకు ఐదు సూత్రాలను పాటించాలని వీరు అన్నారు. వాయు ధర్మం, నీటి ధర్మం, ఆహార ధర్మం, వ్యాయామ ధర్మం, విశ్రాంతి ధర్మం ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే ప్రశాంతమైన ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపవచ్చని అన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతముగా, శాంతియుతంగా గడపాల్సిన ఖాళీ సమయాలను అధిక భాగం పెద్దల నుంచి పిల్లల వరకు అధిక రేడియేషన్కు గురయ్యే విధముగా సెల్ ఫోనులకు అటాచ్ అవుతున్నారని ఇది మంచిది కాదని అన్నారు. తమ చుట్టూ ఉన్న ప్రాంతాలు ఆరోగ్యకరమైన గాలి ఉండే విధంగా మంచి చెట్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రోజుకు 10 లీటర్ల నీరు త్రాగాలని, ఉదయం పరగడుపున గోరువెచ్చని నీళ్లు ఆరోగ్యానికి మంచిదని తెలియజేశారు. కోవిడ్ సమయంలో ఆహారపు అలవాట్లు, చాలావరకు ఇతర ఆరోగ్య సంబంధిత అలవాట్లు అందరూ పాటించారని, నేర్పడ్డాయని, చేతులు శుభ్రం చేసుకోవడం ఖచ్చితంగా జరిగిందని గుర్తు చేశారు. ఆహారము ఇన్పుట్ అవుట్పుట్ సక్రమంగా ఉండే విధంగా ఆహారపు అలవాట్లు చూసుకోవాలని లేదంటే ఊబకాయం పరిస్థితిలు ఏర్పడుతున్నాయని సందర్భముగా అన్నారు. విశ్రాంతి సమయమైన రాత్రిపూట 12, ఒంటిగంట వరకు సెల్ ఫోన్ రేడియేషన్కు గురవుతూ అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నారని గుర్తు చేశారు. రాత్రి సమయాల్లో త్వరగా నిద్ర పోవాలని, పెద్దలకడనే మేల్కోవటం అనే అలవాట్లు మనుషులకు దూరమ య్యాయని అన్నారు. యోగా శిక్షణ ఏకాగ్రతతో తిరిగి సరైన పద్ధతులు అలవర్చుకోవడం వలన ఆరోగ్యం మంచిగా ఉంటుందని అన్నారు.ఒక వ్యక్తి తన కుటుంబం మరియు సమాజం చుట్టూ అనుకూల వాతావరణం ఉండేలా జీవన విధానం ఉండేలా చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మన లోపాలను సరి చేసుకోవడం వలన మంచి జరుగుతుందని అన్నారు. అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ జీవితం విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శ్రీలక్ష్మి, మండల కోఆర్డినేటర్ స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జూన్ 2వ తేదీ వరకు ఐదు రోజులు పాటు సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వీరు జూన్ 21 వరకు గ్రామాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఏ ఉమాదేవి తెలిపారు.

# మహానాడులో పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని



**దాచేపల్లి, మేజర్ న్యూస్**

గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం కడప గడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జరుపుకునే అతిపెద్ద పండుగ మహానాడు. మొదటిరోజు మంగళవారం జరిగిన ప్రతినిధుల సమావేశంలో భాగంగా నరసరావుపేట పార్లమెంటు స్టాల్లో యరపతినేని శ్రీనివాసరావు ప్రతినిధుల రిజిస్ట్రేషన్లో. పేరు నమోదు చేసుకుని సమావేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట గురజాల నియోజకవర్గంలోని పలువురు నేతలు మహానాడుకు తరలి వెళ్లారు.

# సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ – సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమా హాళ్ల నిర్వహణ విషయం కావచ్చు... ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్ లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటా యన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై...**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరపువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# నవ్యాంధ్ర ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చర్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా గుడివాడ ఏకగ్రీవ ఎన్నిక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర ప్రదేశ్ ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చర్ ఏపీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గుడివాడ జయకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ సెక్రటరీగా ఎం కోటేశ్వరావు, కోశాధికారిగా బాల శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం 2025 నుంచి 2027 వరకు కొనసాగుతుంది. నూతన అధ్యక్షుని గా ఎన్నికైన గుడివాడ జయకుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ తయారీ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో ప్లాస్టిక్ కారిడార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ కారిడార్ల ఏర్పాటు వలన యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అసోసియేషన్ తరపున యువతకు స్కిల్ డెవలప్మెంట్లో అవగాహన కల్పిస్తామన్నారు. సంఘ సభ్యులకు అసోసియేషన్ కు స్థలం కేటాయించి నూతన భవంతి నిర్మాణం చేసేందుకు ప్రణాళిక లు రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# రైతులకు చుక్కలు.. సర్వేయర్లకు కాసులు

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇటీవల జరిగిన రీసర్వే గ్రామసభల్లో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

**ప్రాంతాన్ని బట్టి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేలో భూమి సరిహద్దులు, విస్తీర్ణం, మ్యుటేషన్, డివిజన్, పేర్లు, సర్వే నంబర్లు, రైతుల పేర్లు, కొలతల్లో వ్యత్యాసం, కంప్యూటర్లో నమోదు చేయకపోవడం, పట్టా సబ్ డివిజన్ చేయక భూమి మొత్తం ఆ సర్వే నెంబరులో ఉన్నదాన్ని ఒకే రైతు పేరున చూపడం వంటి అనేక సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దేందుకు ప్రాంతాన్ని బట్టి రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సమస్యలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి, అర్జీలు స్వీకరిస్తుంది. ఆ సభల్లో సర్వేయర్లపై ఫిర్యాదులు రావడం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది.

**సొమ్ములిచ్చిన వారికి కలిపేశారు**

పొలాలకు సమీపంలోని కాలువ గట్లు, పుంత రోడ్లను, చిన్న, సన్నకారు రైతుల పొలాల్లోని కొంతభాగాన్ని సైతం బడా రైతుల భూమిలో కలిపి చూపించారనే ఆరోపణలున్నాయి. ఒక గ్రామంలో సెంటు భూమికి మంచి డిమాండ్ ఉంది. సర్వే సమయంలో డబ్బులిచ్చిన వారికి కొంత భూమిని కలిపారని, వాటిపై రైతులు గ్రామసభలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గుంటూరు డివిజన్లో ఓ గ్రామంలో రైతుకు సంబంధించిన భూమి కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదంలో ఉంది. సర్వేయరుకు చేతులు తడపడంతో ఒకరి అనుభవంలో ఉన్నట్లు అనుకూలంగా నివేదిక ఇచ్చారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు ఎంతోమంది రైతులు కొంతమంది సర్వేయర్ల తీరుతో ఇబ్బందులు పడుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో విధులు నిర్వహించే కొంతమంది కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండదని, సొమ్ములిస్తేనే పనులు జరుగుతాయని, లేదంటే లేదని కరాఖండీగా చెప్పడం గమనార్హం. జాయింట్ ఎల్పీ ఉన్న వారందరికీ ఎటువంటి చలానా రుసుము చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించిన అవి మాటలకే పరిమితమయ్యాయి.

# గుంటూరులోనే రైల్వే వ్యాగన్లకు మరమ్మతులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాగన్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. ఈ సౌకర్యం ఇప్పటివరకు గుంటూరులో లేనందున విజయవాడకు పంపాల్సి వస్తోంది.వారికి ఖాళీ ఉన్నప్పుడే గుంటూరు నుంచి వచ్చిన వాటికి మరమ్మతులు చేసి పంపేవాళ్లు. దీనివల్ల డివిజన్లో డిమాండ్కు అనుగుణంగా వ్యాగన్ల సర్దుబాటు చాలా కష్టంగా ఉంది. 2003లో డివిజన్ ఏర్పాటు చేసినప్పటికీ ఈ సదుపాయం లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను రైల్వేబోర్డుకు అధికారులు తెలియజేయడంతో గుంటూరులోనే మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేశారు. దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

**అన్నింటినీ పరిశీలించి :** ప్రతి 18 నెలలకు ఒకసారి వ్యాగన్లను ఓవర్ హాలింగ్ చేయాల్సి ఉంది. వ్యాగన్లను, చక్రాలను పూర్తిగా విడగొట్టి నిర్వహణ పనులు చేస్తారు. చక్రాలతోపాటు బ్రేక్ల వ్యవస్థ, స్ప్రింగ్లు సరిగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా అవసరమైతే మార్పులు, చేర్పులు చేస్తారు. వీటన్నింటినీ పరిశీలించి సరిచేయించేలా అధికారులకు బాధ్యతలు అప్పగిస్తారు. ఆ వ్యాగన్ సక్రమంగా ఉందని సంబంధిత అధికారి ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాతనేపట్టాలెక్కిస్తారు.

**వీటిని ఏర్పాటు చేస్తారు :** ఇందుకోసం ప్రత్యేకంగా షెడ్డునునిర్మించనున్నారు. వ్యాగన్లను పైకి లేపేందుకు అవసరమైన భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తారు. వాటి కింద ఉన్న వివిధ అమరికలు సక్రమంగా ఉన్నాయో లేవో నిపుణులు పరిశీలించాల్సి ఉంటుంది. షెడ్డు లోపల ప్రత్యేకంగా ట్రాక్ను కూడా నిర్మిస్తారు. దీనిపై వ్యాగన్లను ఉంచి సాంకేతిక లోపాల్ని గుర్తించి, సరిదిద్దే అవకాశం కలుగుతుంది.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు ఏవి

## కౌన్సిల్ లో అధికారులను నిలదీసిన సభ్యులు

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తెనాలి పట్టణంలో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. ఇటీవల 25వ వార్డులో ఐదు దూడలపై కుక్కలు దాడులు చేశాయి. వాటి వల్ల ప్రజలకు, పశువులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వీధి కుక్కల నియంత్రణలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. వీటి నియంత్రణకు ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, తాడిబోయిన రామయ్య, జనసేన పార్టీ కౌన్సిలర్ గోగిరెడ్డి మానసరెడ్డిలు కోరారు. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం కౌన్సిల్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. కుక్కల సమస్యను పరిష్కారించే కార్యక్రమంలో భాగంగా వాటిని పట్టుకుని శస్త్రచికిత్సలు చేయించటం జరుగుతుందని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. దీనిపై సంతృప్తి చెందని కౌన్సిలర్ రామయ్య ఇలా ఎప్పుడో ఒకసారి కుక్కలను పట్టడం వల్ల ప్రయోజనం ఉండదని, వైద్యుల సంఖ్యను పెంచి రోజుకు 25 నుంచి 30 కుక్కలకు శస్త్రచికిత్సలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో వైద్యుల సంఖ్యను పెంచుతామని కమిషనర్ ప్రకటించారు. చినరావూరుకు వెళ్ళే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలచి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ రోడ్డును ఎందుకు వేయటంలేదని 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత ప్రశ్నించారు. 200 మీటర్ల రోడ్డును మూడు ముక్కలు చేసి వేస్తున్నారని ఇది ఎంత వరకు పద్ధతని ప్రశ్నించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రోడ్డు వేసేందుకు కాంట్రాక్టర్లు దానిని వేసేందుకు ముందుకు రావటం లేదని, అందువల్ల మూడు ముక్కలుగా చేసి టెండర్లు పిలిచినట్లు ఎంఈ ఆకుల శ్రీనివాసరావు తెలిపారు. పనులు సోమవారం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే సచివాలయ సీలింగ్ ఊడిపోయి సంవత్సరం దాటుతున్న నేటికి బాగు చేయించలేదని, కమ్యూనిటీ హాల్‌లోని భోజన శాలను అసంపూర్తిగా వదిలేశారని వాటిని పూర్తి చేయాలని కౌన్సిలర్ సుజాత కోరారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. పట్టణంలో మంజూరైన అనేక రోడ్లు, కాల్వలను నెలలు దాటుతున్న కాంట్రాక్టర్లు వేయటం లేదని టీడీపీ కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పసుపులేటి త్రిమూర్తి ఆరోపించారు. పనులు ప్రారంభించని వారికే ఎందుకు మరలా కాంట్రాక్టులు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. టెండర్ దక్కించుకుని పనులు దీర్ఘకాలికంగా పూర్తిచేయని వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించటం లేదని, ఇప్పుడు బిల్లుల చెల్లింపులు ప్రారంభం కానున్నాయని అన్ని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తు న్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, మేనేజర్ విల్సన్ జయకర్, ఎసీపీలు శివన్నారాయణ, వాణి, ఆర్వో రాంప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.




# శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండలం పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో అమావాస్య సందర్భముగా మంగళవారం చండీ హెూమం నిర్వహించారు. మంగళగిరి వాస్తవ్యులు కే. శ్రీనివాసరావు ఉమామ హేశ్వరి దంపతులు 12,116 రూపాయలు, చిలువూరు వాస్తవ్యులు సుంకర మల్లి కార్జునరావు సరళ, ముసునూరు శ్రీనివాసరావు రజిని దంపతులు 3 116 రూపా యలు చెల్లించి చండీ హెూమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారులు సుబ్రమణ్య శర్మ, మణిశర్మ, తారకనాథ్, ప్రదీప్ శర్మ చండి హెూమ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ,ట్రస్ట్ దేవ భక్తిని రంగప్రసాద్, ఆలయ పూజారులు ,తదితరులు పాల్గొన్నారు..

# మండల గ్రామాల్లో యోగ శిక్షణ కార్యక్రమం





దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగ శిక్షణ కార్యక్రమాన్ని మండల గ్రామాల్లో మంగళవారం ప్రారంభించారు. చిలువూరు, మోరంపూడి, తుమ్మపూడి గ్రామ సచివాలయ సిబ్బందికి చిలువూరు గ్రామపంచాయతీ వద్ద గల షాదీఖానాలో యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ శిక్షణ కార్యక్రమానికి దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం, వార్డు సభ్యులు సిహెచ్ సుజాత, తుమ్మపూడి చిలువూరు. గ్రామాల కార్యదర్శులు హాజరయ్యారు. యోగా శిక్షణను పి. సుజాత నిర్వహించారు.

# కౌలు రైతులకు "హక్కు" పత్రాలు



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

భూయాజమానుల హక్కులకు భంగం కలుగకుండా పంట సాగుదారు హక్కు పత్రాలు అర్హులైన రైతులందరికీ జారీ చేయబడతాయని రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. మండలకేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రం నందు పంట సాగుదారు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూయజమానులు, పంట సాగుచేయు వాస్తవసాగుదారులకు సహకరించాలని సూచించారు. గ్రామంలో కౌలుకు సాగు చేయు రైతులందరు తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రం తీసుకోవాలని అందుకుగాను భూయజమాని పొలం పాసు పుస్తకం, భూయాజమని ఆధార్, సాగుదారుని ఆధార్, మొబైల్ నంబర్ తో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీసీఆర్సీ కార్డుల ద్వారా పంట నమోదు తద్వారా పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు పొందుటకు, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టాలు సంభవిస్తే పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్, తదితర ప్రభుత్వ పథకాలు పొందుటకు ఈ హక్కు పత్రాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎల్. ఎలీషా, వీఆర్వో నాసర్ సాహెబ్ రైతులు పాల్గొన్నారు.

# మోటర్ వైర్లు దొంగిలించిన దుండగులు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

తాడేపల్లి పట్టణంలోని కొత్తూరు ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఎంటి ఎంసి వాటర్ వర్క్స్ చెందిన నాలుగు మోటర్లకు సంబంధించిన వైర్లను గుర్తు తెలియని దుండగులు సోమవారం తెల్లవారుజామున కత్తిరించుకొని ఎత్తుకు పోయారు. వైర్లను భూమి అంచుదాక తగ్గటంతో జాయింట్ చేయడానికి కూడా వీల్లేకుండా పోయిందని ఇంజనీరింగ్ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో వరుస దొంగతనాలు జరగడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## మహానాడుకు భారీగా తరలిన కార్యకర్తలు

సత్తెనపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పండుగ "మహానాడు" కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న "మహానాడు" కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా ఇదే ప్రాంగణంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావును కూడా మహానాడులో కలిసి తమ అనుభూతిని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, పట్టణ స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వీరంతా నరసరావుపేట పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రం వద్ద కలుసుకున్నారు.



# ప్రత్యేక అవసరాల బాలబాలికల గుర్తింపుకు సర్వే

**మంగళగిరి మేజర్ న్యూస్:**

మంగళగిరి మండలంలో ప్రత్యేక అవసరాలు గల బాల, బాలికలను గుర్తించేందుకు ఈనెల 15 నుండి సర్వే చేపట్టినట్లు ఐఈఆర్పీలు టి.జయలక్ష్మీ, డి.లక్ష్మీలు తెలిపారు. మంగళవారం కాజ గ్రామంలో సర్వే చేపట్టారు. వారు మాట్లాడుతూ జూన్ నెల9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా సర్వే జరుగుతుందన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడమే సర్వే ఉద్దేశమని అన్నారు. ఎంఈవోలు కే.శ్రీనివాసరావు, ఎన్ బాబు పర్యవేక్షించారు.



## తెనాలిలో పోలీసుల తీరుపై సమగ్ర విచారణ చేపట్టాలి

**నిందితులకు అరికాలు కోటింగ్ హేయం- సిపిఎం జిల్లా కార్యదర్శి**



**తెనాలి, మేజర్ న్యూస్:**
ముద్దాయిల అరెస్టు విషయంలో పోలీసులు చట్టవిరుద్ధంగా, అమానుషంగా వ్యవహరించారని వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ పై దాడి ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసే క్రమంలో నడిరోడ్డుపై లాఠీలతో జులుం ప్రదర్శించటాన్ని ఖండిస్తూ మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ఐతానగర్ కు చెందిన నిందితులలో ఒకరైన దోమ రాజేష్ నివాసానికి వెళ్లి, అతని తండ్రి తో బృందం మాట్లాడింది. కుటుంబ నేపథ్యాన్ని, ఘటన వివరాలను తెలుసుకుంది. బాధిత కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని భరోసా కల్పించింది. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ తెనాలిలో పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. సిపిఎం తరపున పోలీస్ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. గత నెల 24న రాత్రి వేళలో కానిస్టేబుల్ కన్నా చిరంజీవిపై నిందితులు దాడి చేశారని, ఆ క్రమంలో దాడికి గురైన కానిస్టేబుల్ ను వెంటపెట్టుకొని పోలీసులు 25న నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. 27 మధ్యాహ్నం వరకు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితులను చిత్రహింసలకు గురి చేశారని బాధిత కుటుంబీకులు చెప్పారన్నారు. దానికి తోడు బహిరంగంగా నిందితులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడిన వీడియో పోలీసుల నిరంకుశ ధోరణికి అద్దం పడుతుందన్నారు. దళితులు మైనారిటీలు అన్న కోణంలోనే పోలీసులు దాడి చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. నిందితులపై విచక్షణారహితంగా దాడి చేయాలని ఏ చట్టంలోనూ చెప్పలేదన్నారు. కానీ చట్ట విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారని, ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్యంలో పోలీస్ వ్యవస్థ పై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. కానిస్టేబుల్ పై యువకులు దాడికి పాల్పడిన ఘటన వెనుకనున్న ఆంతర్యాన్ని పోలీస్ ఉన్నతాధికారులు వెలికితీయాలన్నారు. కానిస్టేబుల్ కన్నా చిరంజీవి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పలు అభియోగాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, నిందితులపై అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భవన్నారాయణ, తెనాలి ఏరియా కార్యదర్శి కె బాబు ప్రసాద్, ములక శివ సాంబిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఉండవల్లి గుహలు వద్ద యోగా పై అవగాహన





**తాడేపల్లి మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 ద్వారా రాష్ట్ర ప్రజలకు నెల రోజుల పాటు యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పేర్కొన్నారు. తాడేపల్లిలోని ఉండవల్లి గుహల వద్ద ఈ నెల 28 వ తేదీన యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్న నేపధ్యంలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లను మంగళవారం మధ్యాహ్నం జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ ఆలీమ్ బాషా తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధికారులతో మాట్లాడుతూ ఉండవల్లి గుహల వద్ద, కొండపైన చదును ప్రదేశంలో దాదాపు 200 మందితో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు నిర్ణయించారు. ఈ యోగా కార్యక్రమం పీడీ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ యోగా శిక్షకులతో ఈ నెల 28వ తేదీ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏర్పాట్లను, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయవలసిందిగా యంటీయంసీ కమిషనర్ ను, పీడీ మెప్మాను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధికారులతో సమన్వయం చేసుకొని నిర్వహించాలని, యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జూన్ 21 న యోగా దినోత్సవంలో పాల్గొనే ఆశక్తి వున్నవారు యోగాంధ్ర వెబ్ సైట్ లో పేర్లు నమోదు చేసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ మెప్మా టి. విజయలక్ష్మీ , జిల్లా టూరిజం ఆఫీసర్ శ్రీ రమ్య, ఆయుష్ శాఖ అధికారి డా.అనిత, యంటియంసీ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్య, ఏఈ లు, డిఈ లు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహిస్తున్నట్లు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం అనంతరం సత్తెనపల్లి పట్టణంలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి పాల్గొంటారని తెలియజేశారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో రామకృష్ణకు పిహెచ్ డి డిగ్రీ ప్రదానం



ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్:- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసినందుకు పాలడుగు రామకృష్ణకు పిహెచ్ డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఇన్చార్జి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. ఇన్చార్జి వీసి ఆచార్య కే .గంగాధరరావు పరిశోధన పర్యవేక్షణలో టెక్స్ క్లస్టరింగ్ అండ్ డాక్యుమెంట్ క్లాసిఫికేషన్ టెక్నిక్స్ యూజింగ్ డీప్ కాంటెక్స్ వల్ అండ్ ఎక్స్ టెన్ డెడ్ గ్లోవ్ మెథడ్‌లి అనే అంశంపై రామకృష్ణ పరిశోధన గ్రంథం సమర్పించారు. ఈ సందర్భంగా విభాగం అధ్యాపకులు పరిశోధకులు రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.


## ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఎన్.సీ.సి శిక్షణ తరగతులు ప్రారంభం



**గుంటూరు, మేజర్ న్యూస్:**
భారతదేశ రక్షణ వ్యవస్థలో విద్యార్థులు భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉండాలని, ఎన్ సి.సి ద్వారా తీసుకునే శిక్షణ తరగతులు సైనిక శిక్షణలో ప్రాథమిక దశను పూర్తి చేసుకోవడంతో పాటు, నాయకత్వ లక్షణాలను పొందుపరచుకోవచ్చని క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్. సుదర్శన్ పేర్కొన్నారు. ఆర్.వి.ఆర్ %డ% జె.సి.ఇంజనీరింగ్ కళాశాలలో 10వ ఆంధ్ర బాలికల బెటాలియన్ ఎన్ సి సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ -1 శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాని కల్నల్ ఎస్.వి.ఎస్. సుదర్శన్ మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల్లో గుంటూరు , పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాల నుండి ఎన్ సి సి బాలురు మరియు బాలికల క్యాడెట్లు 710 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు జూన్ 4 వరకు జరుగుతాయని, ఇందులో పాల్గొన్న విద్యార్థులకు అధికారులు మరియు నిపుణులచే యోగ, వెపన్ ట్రైనింగ్, ఫైరింగ్, ట్రెక్కింగ్, ఫిజికల్ ట్రైనింగ్, లీడర్షిప్ క్వాలిటీస్, సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఫైర్ అండ్ సేఫ్టీ డ్రిల్, ఎన్ డి ఆర్ ఎఫ్ ట్రైనింగ్, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు పేర్కొన్నారు. మరియు ప్రస్తుతం భారత దేశం ఉన్న పరిస్థితుల్లో యెన్ సి సి క్యాడెట్స్ థర్డ్ లైన్ అఫ్ డిఫెన్స్ లో ఉన్నారు కాబట్టి తమయొక్క పూర్తి సహాయ సహకారాలు అందించటానికి సంసిద్ధంగా ఉండాలని క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్. సుదర్శన్ హితబోధ చేసారు. దేశభక్తికి, సామాజిక సేవలో, ఎన్.సి.సి విద్యార్థుల పాత్ర అభినందనీయమని, అధిక సంఖ్యలో ఎన్ సి సి కూడిన ఈ కార్యక్రమం తమ కళాశాలలో నిర్వహించడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా బాలికల క్యాడెట్లలో మనోధైర్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ మేజర్ అవినాశి పట్వాల్, క్యాంపు సీనియర్ జె సి ఓ ఇమాం సాహెబ్ షేక్, క్యాంపు ట్రెనింగ్ జె సి ఓ రాజు, క్యాంపు సూపరింటెండెంట్ కొల్లా రాజశేఖర బాబు, కళాశాల ఎన్.సి.సి అధికారులు డా. తారాచంద్, డా. ఉషా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**
పిడుగురాళ్ల పట్టణంలో 5వ వార్డు న్యూ పిడుగురాళ్ల ఆర్ అండ్ ఆర్ పులిచింతల కాలనీలో బుధవారం ఉదయం 8: 30 అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉచిత



అన్నదానం నిర్వహించటం జరుగుతుందని, దాతలు తమకు తోచిన సహాయ సహకారాలు అందించవలసినదిగా కమిటీ వారు కోరుతున్నారు. ఈ పుణ్య కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేనని ఆలయ కమిటీ వారు తెలియపరచారు.

## పిడుగురాళ్లలో ఇన్స్టిట్యూట్ పేరిట ఘరానా మోసం




పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్లలో ఇనిస్ట్యూట్ పేరిట ఘరానా మోసం విదేశాలలో టూరిజం అండ్ హెూటల్ మేనేజ్మెంట్ ఉద్యోగాల పేరిట విద్యార్థుల వద్ద కోట్లు కొల్లగొట్టిన ఇన్స్టిట్యూట్. జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన పలువురు విద్యార్థులు. పిడుగురాళ్లలో లలిత టూరిజం అండ్ హెూటల్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ఉద్యోగాల పేరుతో తమని భారీగా మోసం చేశారని విద్యార్థులు ఎస్పీకి ఫిర్యాదు. పట్టణములోని కట్టెల అడితీల సెంటర్ వద్ద 2022 నుండి 2024 మధ్యకాలంలో యూరప్ కంట్రీ కి పంపిస్తామని లలిత టూరిజం అండ్ హెూటల్ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్ తమను మోసం చేసిందని విద్యార్థులు ఆరోపణ లలిత టూరిజం అండ్ హెూటల్ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్ ను పసుమర్తి కిషోర్ అతని బంధువులు సుమారు మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. సంస్థ మేనేజర్ గా కత్తి సునీత వ్యవహరించారు. 2022-2024 మధ్యకాలంలో తమ సంస్థలో చేరిన విద్యార్థులకు యూరప్ దేశాలకి పంపి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తామని విద్యార్థులను ప్రలోభ పెట్టారు. కొందరు విద్యార్థులకు ఊటీ లోని హెూటల్ లలో ఉద్యోగాల పేరుతో విద్యార్థులను మభ్యపెట్టి ఒక్కో విద్యార్థి నుండి 30, 40 లక్షల చొప్పున నగదు వసూలు చేశారని బాధితులు ఆవేదన. ఉద్యోగం వచ్చిందని కొందరు విద్యార్థులను నూటికి దొంగ ట్రిప్పు పంపిన కేటుగాళ్లు. ఇనిస్ట్యూట్ యజమాని పసుమర్తి కిషోర్, అతని బంధువులు, మేనేజర్ కత్తి సునీతలు తమ వద్ద 5 కోట్లకు పైగా రూపాయలు వసూలు చేశారని తెలిపిన బాధిత విద్యార్థులు. డబ్బులు తిరిగి అడిగితే మా పైనే ఎస్సీ కేసు పెడతానని, నీకు దిక్కున చోట చెప్పుకోమని ఇన్స్టిట్యూట్ యజమాని బెదిరిస్తున్నారని ఆందోళన బుచ్చారు. న్యాయం చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును వేడుకున్న బాధితులు.

## ఏ ఎన్ యు కి జాతీయ అంతర్జాతీయ ర్యాంక్స్



**ఏ ఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :**

జాతీయ స్థాయిలో ది వీక్ - హన్సా రీసెర్చ్ -బెస్ట్ యూనివర్సిటీ సర్వే - 2025 ర్యాంకింగ్స్ మల్టీడిసిప్లినరీ యూనివర్సిటీ కేటగిరి లో ఏఎన్ యూ జాతీయ స్థాయిలో13 వ ర్యాంకు, సౌత్ జోన్ స్థాయిలో 6 ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2వ,ర్యాంకును కైవసం చేసు కుంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇంటెలెక్చువల్ రిసోర్సెస్ %-% ఫాకల్టీ, రీసెర్చ్, అకాడమిక్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ అడ్మిషన్స్, ఇండస్ట్రీ ఎక్స్ పోజర్ , ఎక్ స్ట్రా కర్రీక్యూలర్ ఆక్టివిటీస్,ప్లేస్మెంట్స్ ఆధారంగా ర్యాంకులను కేటా యించారని వీసీ ప్రో. కె. గంగాధర్ గారు చెప్పారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కృషి వల్లే ఈ ర్యాంకుసాధ్యమైంద న్నారు. అంతర్జాతీయ స్థాయిలో ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్, యూ.కే అద్వర్యం లో ప్రకటించిన ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ - 2025 లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా బ్యాండ్ 600 ర్యాంక్ ని సొంతం చేసుకుంది. పనితీరు సూచికలు బోధన (అభ్యాస వాతావరణం), పరిశోధన వాతావరణం (పరిమాణం, ఆదాయం, కీర్తి), పరిశోధన నాణ్యత (సైటేషన్ ప్రభావం, పరిశోధన బలం, పరిశోధన శ్రేష్ఠత,పరిశోధన ప్రభావం), అంతర్జాతీయ దృక్పథం (సిబ్బంది, విద్యార్థులు మరియు పరిశోధన), పరిశ్రమలు (ఇన్కమ్ అండ్ పేటెంట్స్ ) లను పరిశీలించి ర్యాంక్ లను విడుదల చేసింది. ఈ సందర్భంగా, జాతీయ మరియు అంతర్జాతీయ ర్యాంకింగ్స్ కి సంబందించిన డేటా ని పొందుపరచినందుకు ర్యాంకింగ్స్ కో-ఆర్డినేటర్ డా.పి.రవిని విశ్వవిద్యాలయం వైస్- ఛాన్సలర్, ప్రో. కె. గంగాధర్, రిజిస్ట్రార్ ప్రో. జి. సింహాచలం అభినందిచారు. కార్య క్రమంలో ఆర్కిటెక్చర్ కళాశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ యోగ మాసోత్సవ కార్యక్రమంలో

## మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుమేరకు పురపాలక సంఘ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాస్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సూచనల మేరకు ప్రజల మానసిక ఒత్తిడి లో నుంచి తప్పించటం కొరకు అత్యుత్తమ విధానంగా ప్రపంచం మొత్తం యోగాను గుర్తించిం దని దానిని పురపాలక సంఘ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ కార్యక్రమం మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్నామన్నారు. పట్టణంలో నీ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ.. యోగా యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయని, శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయశను మెరుగు పరుసా యని తెలియజేశారు.



## మహిళా అభివృద్ధికి అహల్య భాయ్ హల్కర్ సేవలు ఆదర్శప్రాయం

**గుంటూరు మేజర్ న్యూస్:**

పుణ్యశ్లోకం అహల్య బాయ్ హెూల్కర్ త్రీ శతాబ్ది ఉత్స వాల్లో భాగంగా మంగళవారం వివేకానంద యోగ సెంటర్ పిచ్చుకలు గుంటలో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ శనక్కాయల అరుణ అహల్య భాయ్ హల్కర్ జీవిత చరిత్ర గురించి యోగా శిష్యులకు చెప్పడం జరిగింది ఆమె దేశభక్తి కలిగిన మహిళగా అనేక దేవాలయాలు నిర్మాణం చేసి మహిళా సాధికారతకు మహిళా అభివృద్ధికి ఎన్నో గొప్ప పనులు చేసిన మహాశక్తి వంతురాలు అని రాజ్యంలో రాజనీతి సమ పరిపాలన చేయగలిగిన ఏకైక రాజమాత అని భర్తను కోల్పోయిన కొడుకుని కోల్పోయిన కుటుంబంలో ఏ ఏలాంటి అడ్డంకులు వచ్చిన ధైర్యం కోల్పోకుండా ప్రజల శ్రేయస్సుకు తనకున్న తెలివితేటలతో యుద్ధము దౌత్య పరంగా కుండా లౌకికంతో చాకచక్యంతో ఎదుటివారిని గెలిచి రాజ్యం పేరు ప్రఖ్యాంతులు తెచ్చిన మహిళగా బాల్య వివాహాలు సతీసహగమనం అలా ఇలాంటి దురాచారాలు అప్పట్లోనే మహిళల్లో పోగొట్టి వితం తువులకు ఆస్తులు అందేటట్లు పిల్లలను దత్తత తీసుకునేటట్లు అనేక చట్టాలు సవరణ చేసి నా గొప్ప వ్యక్తి రాణి రాజమాత అహల్య బాయ్ హెూల్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరు



తిరుపతిరావు మాట్లాడుతూ అహల్య బాయ్ హెూల్కర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన 200 పైగా దేవాలయ నిర్మాణం ఘాటు నిర్మాణం రోడ్ల నిర్మాణం సత్రాల నిర్మాణం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన గొప్ప వ్యక్తి అహల్య బాయ్ హెూల్కర్ అని ప్రజా పరిపాలనలో ఎటువంటి విశ్రాంతి లేకుండా 30 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలన చేసిన ప్రపంచ గొప్ప వ్యక్తిని అనేక పరిశ్రమలు స్థాపించారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ మహిళా మోర్చ అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరి యాదవ్ బిజెపిసీనియర్ నాయకులు బజరంగ్ రామకృష్ణ, నాలుగో మండలం జనరల్ సెక్రెటరీ చైతన్య కృష్ణ యోగా గురువులు ఆళ్ళ రాజేశ్వరరావు, నాగేశ్వరావు ప్రసాద్ రాజేశ్వర రావుకి ముఖ్య శిష్యురాలైనటువంటి జై శ్రీ అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పిన్నెల్లి సోదరులపై కేసులు దుర్మార్గం

**- పక్కా ప్లాన్ ప్రకారమే పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు - ఖద్దర్ వత్తిళ్లకు వత్తాసు పలుకుతున్న మాచర్ల పోలీసులు - గుండ్లపాడు హత్యలు టిడిపి వర్గపోరుతోనే జరిగాయి - బేషరతుగా పిన్నెల్లి సోదరులపై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలి - డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్**



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పక్కా ప్లాన్ ప్రకారమే గుండ్లపాడు హత్యల్లో ఎలాంటి సంబంధం లేని పిన్నెల్లి సోదరులపై మాచర్ల పోలీసులు అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సాక్షాత్తు పల్నాడు జిల్లా ఎస్పీ హత్యల నేపథ్యంలో తోట చంద్రయ్య హత్యతో వైసీపీ కి ఎలాంటి సంబంధం లేదని, ఈ హత్యలు టీడీపీ ఆధిపత్య పోరువలనే జరిగిందని చెప్పారని గుర్తు చేశారు. అయినా కేవలం పిన్నెల్లి సోదరులే టార్గెట్గా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ ఖద్దర్ వత్తిళ్లకు వత్తాసు పలుకుతూ వైసీపీ నేతలపై ఖాకీలు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు బనాయించడం సిగ్గుచేటని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బేషరతుగా పిన్నెల్లి సోదరులపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని లేదంటే వచ్చే రోజుల్లో పోలీసులు వీటన్నింటికీ సమాధానాలు చెప్పాల్సి ఉంటుందని డాక్టర్ అశోక్ కుమార్ హెచ్చరించారు.

## ప్రత్యేక అవసరాల బాలబాలికల గుర్తింపుకు సర్వే

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి మండలంలో ప్రత్యేక అవసరాలు గల బాల, బాలికలను గుర్తించేందుకు ఈనెల 15 నుండి సర్వే చేపట్టినట్లు ఐఈఆర్పీలు టి.జయలక్ష్మి, డి.లక్ష్మీలు తెలిపారు. మంగళవారం కాజ గ్రామంలో సర్వే చేపట్టారు.



వారు మాట్లాడుతూ జూన్ నెల9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా సర్వే జరుగుతుందన్నారు.

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడమే సర్వే ఉద్దేశమని అన్నారు. ఎంఈవోలు కే.శ్రీనివాసరావు, ఎన్ బాబు పర్యవేక్షించారు.

## కడప అమీన్ పీర్ దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన యరపతినేని



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :**
కడప జిల్లాలో ప్రసిద్ధి చెందిన కడప "అమీన్ పీర్ దర్గా"లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆయన కుమారుడు నిఖిల్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు.. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, రైతులు, శ్రామికులు, సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అన్ని మతాలను సమదృష్టితో చూసే ఘనత తెలుగుదేశం పార్టీలో ఉందని ఆయన చెప్పారు.

## లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక అభివృద్ధి పనులు

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్షాల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు లేకుండా టెండర్ పొందిన పనులను త్వరగా ప్రారంభించాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం విద్యా నగర్, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా టెండర్ పొందిన పనులను జాప్యం లేకుండా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు. వర్షాల వలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ప్రతిపాదించిన రోడ్లు, డ్రైన్లను తక్షణం ప్రారంభించి, వేగంగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరిగితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు కనుక ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నూతన బహుళ అంతస్తు భవన నిర్మాణదారులు తప్పనిసరిగా డ్రైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేసేలా, ర్యాంప్ లు రోడ్ల మీదకు రాకుండా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో రోజువారి చెత్త సేకరణకు ప్రజారోగ్య కార్మికులు రావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, సచివాలయం పరిధిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ భాధ్యత శానిటేషన్ కార్యదర్శిదేనని స్పష్టం చేశారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

**పెదకాకాని మేజర్ న్యూస్:**
పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో 30 రోజు వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా విద్యార్థిని,విద్యార్థులకు స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, యోగ, పుస్తక ప్రదర్శన, ఇండోర్ గేమ్స్ నేర్పించినట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్ భానుచే సోషల్ క్లాస్ నేర్పించినట్లు తెలిపారు. కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పుణ్య శ్లోక అహల్య బాయ్ హెూల్కర్ శత జయంతి వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :**
రెంటచింతల గ్రామంలోని రామా మందిరంలో ఈరోజు పుణ్య శ్లోక అహల్య బాయ్ 300 జన్మదిన కార్యక్రమాన్ని రెంటచింతల మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతన బోయిన హనుమంతరావు మాట్లాడుతూ అహల్య బాయ్ బాల్యం నుంచి పరమేశ్వరుని మీద భక్తి ఉండేది రక్షితమైన నర్మదా తీరం సశ్యామలమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కారణంగా మహేశ్వర్ ను రాజధానిగా చేసుకుంది నర్మదా నది తీరంలో ఉన్న తన నివాసంలో క్రమం తప్పకుండా పూజలు యజ్ఞాలు జరిపేది మొగలాడులో దెబ్బతిన్న సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించింది సుమారు 16 కోట్ల రూపాయల సొంత ఖర్చుతో చార్ధాన్ సప్త పురాలు 12 జ్యోతిర్లింగాల ఆలయం నిర్మాణం మరియు ఆలయ జీర్ణం గావించింది వేద పండితులను నియమించి వేద పట్నానికి ఏర్పాటు చేసింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పోకూరి కాశీపతి గారు మాచర్ల పట్టణ



టౌన్ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ రెంటచింతల మండల బిజెపి నాయకులు కొత్త రాజేశ్వరరావు అనంతవరపు గోవర్ధన చారి మండలం సురేష్ బాబు బొజ్జ ఏడుకొండలు పోలిశెట్టి ప్రభావతి సురపరెడ్డి పుల్లారెడ్డి ఈగుటూరి రాజశేఖర్ రెడ్డి మరియు నారాయణపురం శ్రీనివాసరావు ఏచూరి సాంబ గుంటక కాశిరెడ్డి గుంటక శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
ఈ రోజు రొంపిచర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులను, సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎస్పి కంచి శ్రీనివాసరావు రొంపిచర్ల పోలీస్ స్టేషన్ రిసెప్షన్ నందు వచ్చినటువంటి కంప్లైంట్ రిజిస్టర్ ను తనిఖీ చేసినారు.లాకప్ మరియు స్టేషన్ పరిసరాలు తనిఖీ చేశారు. అనుమతి లేకుండా లాకప్ నందు ఎవరిని ఉంచవద్దని ఎస్పీ స్టేషన్ అధికారులకు తెలిపారు. అదేవిధంగా దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే బాధితులకు న్యాయం చేయాలని, స్టేషన్ అధికారులకు తగిన సూచనలు చేశారు. అదేవిధంగా రిసెప్షన్ లో ఉన్నటువంటి సిబ్బంది పనితీరును మరియు వారు చేస్తున్నటువంటి విధులకు సంబంధించి ఏ విధంగా చేయుచున్నారో వారిని అడగడం జరిగింది. రాత్రి గస్తీకు వెళ్లే సిబ్బందితో మాట్లాడి గస్తీ ముమ్మరం గా జరిగేటట్లు చూడవలసిందిగా స్టేషన్ అధికారులకు తెలియజేశారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వలుపై దృష్టి సారించాలని సూచించారు. దొంగతనాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ మహిళలపై



జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలనీ, తెలిపారు.అంతేకాకుండా సైబర్ నేరాల పై,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు.పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు యస్.బి సిఐ బందారు సురేష్ బాబు రొంపిచర్ల ఎస్ఐ మని కృష్ణ , నరసరావుపేట రూరల్ సీఐ రామకృష్ణ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల్లో పెరిగిన కంప చెట్లు

### -విష సర్పాలు సంచారం
### -ఆందోళన లో ప్రజలు

తాడేపల్లి, మేజర్ న్యూస్: తాడేపల్లి పట్టణంలో ఖాళీ స్థలాలు పెద్ద ఎత్తున కంప చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. కంపచెట్లు విష సర్పాలకు స్థావరంగా మారాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని మా లక్ష్మమ్మ చెట్టు వద్ద నుండి పద్మశాలీల బజార్ పైకెళ్ళే దారి లో రోడ్డు కిరువైపులా పెద్ద ఎత్తున కంప చెట్లు మొలిశాయి. వీటితోపాటు రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున కంప చెట్లు అడవిని తలపిస్తు న్నాయి. వీటికి తోడు ఎక్కడెక్కడ నుంచి తీసుకొచ్చిన వ్యర్థాలను సంచులతో నింపి ఇక్కడ రోడ్డు పక్కన పడేస్తున్నారు. కొండచిలువ లాంటి భయంకరమైన విషసర్పాలు ఇక్కడ సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే భయంకరమైన రెండు పాములను స్థానికులు చూసి వెంటనే చంపేసామని చెబుతున్నారు. ఖాళీ స్థలాల యజమానులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, లేనట్లయితే భారీ ఎత్తున జరిమానాలు విధిస్తామని, మున్సిపల్ అధికారులు చేస్తున్న హెచ్చరికలు అమలుకు నోచ



కోవటం లేదు. ఖాళీ స్థలాలను అలా వదిలేస్తే మున్సిపల్ కార్యాలయంకు సంబంధించి బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు కార్యాచరణకు దిగలేదు. గత వారం రోజుల నుండి తాడేపల్లిలో పెద్ద ఎత్తున వర్షాలు కురవడంతో పుట్టలో ఉన్న పాములు బయటకు వచ్చి ఆపై పక్కనే ఉన్న ఇళ్లల్లోకి వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా పద్మశాలియ బజార్ ప్రాంతంలో కొండ పై భాగం నుండి విషసర్పాలు కిందకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అడవిని తలపిస్తున్న కంప చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## తెనాలిలో వృద్ధుడికి కరోనా

**తెనాలి, మేజర్ న్యూస్**
పట్టణంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన ఓ వృద్ధుని కరోనా సోకింది. తెనాలి పట్టణంలో తొలి కరోనా కేసు మంగళవారం నమోదైంది. కొత్తపేటలోని ఓ అపార్ట్మెంట్లో నివసిస్తున్న సుమారు 83 ఏళ్ల వృద్ధుడికి కరోనా రావడంతో తాడేపల్లిలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వృద్ధుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలు స్తున్నది. పట్టణంలో కరోనా కేసు నమోదు కావడంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

## మైనారిటీల తలరాత మార్చింది టీడీపీనే..

- వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలు దగా పడ్డారు
- ముస్లింల ఆర్థిక ప్రగతికి కూటమితోనే బాటలు
- మైనారిటీల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- మహానాడు వేదికగా గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



కడపలో జరుగుతున్న మహానాడు మహోత్సవంలో ముస్లిం మైనారిటీల కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ గళం కంచుకంఠమై మోగింది. మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి బాటలు పరిచేందుకు మహానాడు వేదిక కావాలని నినదించింది. మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ ముస్లిం మైనారిటీల సంక్షేమంపై మంగళవారం ప్రసంగించారు. తెలుగు నేలపై తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాకే ముస్లిం మైనారిటీల జీవితాలలో ఆర్థికంగా మార్పు వచ్చిందని, తలరాత మారిందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కేవలం 10 నెలల కాలంలోనే ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. వక్ఫ్ బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి పాటిస్తోందని, అసెంబ్లీలో ఒక మాట, పార్లమెంట్లో మరో మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు. మౌజన్లు రూ 10 వేలు, ఇమామ్లకు రూ.5 వేలు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నామని తెలిపారు.. ముస్లిం మైనారిటీల జీవితాలను మార్చిన జెండా తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ముస్లిం మైనారిటీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సబ్సిడీ రుణాలిచ్చి వెన్ను తట్టి ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరుల కోసం హైదరాబాద్, అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. పవిత్ర యాత్ర వెళ్లే ముస్లిం సోదరుల కోసం పవిత్రమైన మనసుతో పని చేస్తున్నామని చెప్పారు. ఉర్దూను రాష్ట్రంలో రెండో అధికార భాషగా గుర్తించామని, ఉర్దూ విశ్వవిద్యాలయాలను హైదరాబాద్, కర్నూలులో స్థాపించామని చెప్పారు. విదేశాల్లో చదువు కోవాలనుకునే ముస్లిం విద్యార్థుల జీవితాలను జగన్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక వారి కలలకు రెక్కలు తొడిగామన్నారు. మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ తో విద్యా వికాసానికి నాంది పలికారన్నారు. ఉపాధి శిక్షణతో ముస్లిం మహిళలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నామన్నారు. అందుకే ముస్లిం మైనారిటీలంతా తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని. ఆ పార్టీని గుండెల్లో దాచుకుంటామని స్పష్టం చేశారు.

# యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ వెల్లడి
- జూన్ 21 వరకు ఘనంగా యోగాంధ్ర

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025 ద్వారా రాష్ట్ర ప్రజలకు నెల రోజుల పాటు యోగాపై అవగాహన కార్యకమాలు చేపడుతుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఏ.భార్గవ తేజ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం నుండి లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం వరకు యోగాపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, గుంటూరు నగపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో గుంటూరు జిల్లా, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనెలా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అవగాహన కల్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో యోగా శిక్షకులను గుర్తించి, వారి ద్వారా క్షేత్ర స్థాయి వరకు యోగాపై ప్రజలకు తెలియచేస్తామన్నారు. అలాగే పర్యాటక ప్రాంతాలైన ఉండవల్లి గుహలు, మంగళగిరి ఎకో పార్క్ లలో కూడా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్గించడం ద్వారా జూన్ 21 జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గుంటూరు నగపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జూన్ 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధాని పాల్గొంటారని, ఈ నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజుల పాటు యోగాని ప్రజలకు చేరువ చేయడానికి వారికి అవగాహన కార్యకమాలు చేపట్టడానికి కార్యాచరణ ఇచ్చిందన్నారు. బుధవారం నుండి నగరంలో వివిధ ప్రాంతాల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున వైజాగ్ లేదా గుంటూరులో పాల్గొనే ఆసక్తి కల్గిన వారు యోగాంధ్ర వెబ్ సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.విజయలక్ష్మీ, డిపిఓ డా.సైమన్, డిపిఎం(ఇంచార్జ్) ఎన్ఆర్‌హెచ్ఎం డా.జయరామ్ కృష్ణ, డెమో జయ ప్రసాద్, డిప్యూటీ డెమో ఎన్.వెంకటేశ్వర్లు, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మద్దతు ధరకు కందులు కొనుగోలు చేసిన ప్రభుత్వం

**చొరవ చూపిన రైతు సంఘ నాయకులు**

**ఈపూరు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఈపూరు మండలం బోడేపూడి వారి పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చొరవతో మద్దతు ధర కు కందులు కొనుగోలు చేశారు. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం చొరవ తీసుకొని నేరుగా రైతుల రైతుల వద్ద ఉన్న కందులు కొనుగోలు చేస్తే ప్రయోజనం ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. దీంతోపాటు రైతులు వద్ద ఉన్న అపరాలు ఏవైనా గాని మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతుకు గిట్టుబాటు దక్కుతుంది. దీనివల్ల రైతులకు కూడా నష్టం జరిగే అవకాశాలు ఉండవు. ప్రభుత్వ యంత్రాంగం ముందుకు వచ్చి రైతుల వద్ద ఉన్న కందులను కొనుగోలు చేయటంతో.రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రం... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 |

| | | | |
|---|---|---|---|
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్: 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | ఆళ్ల వీరభద్రరావు(భద్రం) గుంటూరు జిల్లా క్రైం రిపోర్టర్ సెల్ : 9848411984 | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్: 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్ గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | జి.బాలాజీ తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. | |